ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267



## విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 16 సంచిక : 038 శనివారం 15-08-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


# ప్రభుత్వ ఐటీఐ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు..

## పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభు త్వం రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశా లలో విద్యార్థులు,అధ్యాప కులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,గత 50 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించిన ఈ ఐటీఐకి నూతన భవనం అవసరం ఎంతో ఉందన్నారు. రాబోయే మరో 50 సంవత్సరా ల పాటు విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్య, శిక్షణ అందించేలా రూ.25 కోట్లు మంజూరు చేయడం గొప్ప నిర్ణయమని అన్నారు. ఐటీఐ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తాను నాలుగు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశానని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందిం చి,ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రూ.25 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు.వరంగల్‌లో నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించా లంటే పరిశ్రమలు, రైల్వేలు, ఇతర సంస్థల్లో అవసరమైన నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు.

ప్రత్యేకంగా రైల్వే రంగంలో భవిష్యత్‌లో వచ్చే ఉద్యోగ అవకాశాలను గుర్తించి, వాటికి అవసరమైన స్కిల్స్‌ను ఐటీఐలోనే అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. నోటిఫికేషన్లు వచ్చిన సమయంలో స్థానిక యువతకు అవసరమైన అర్హత, నైపుణ్యం ఉండేలా ముందుగానే శిక్షణ అందించా లన్నారు.ఐటీఐతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునిక సాంకేతిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దా ల్సిన అవసరం ఉందని నాయిని తెలిపారు. విద్యార్థు లకు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను అందించి, చదువు పూర్తయ్యే నాటికే ఉద్యోగానికి అవసర మైన శిక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్, మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపా రు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఎయిర్ పోర్ట్, రింగ్ రోడ్, మాస్టర్ ప్లాన్ వంటి కీలక అభివృద్ధి కార్యక్ర మాలు ముందుకు సాగుతు న్నాయని పేర్కొన్నారు.ఈ ఐటీఐలో గతంలో చదివి శిక్షణ పొందిన సుమారు 50 వేల మంది పూర్వ విద్యార్థుల వివరాలను సేకరించి వారితో అనుసంధానం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే





సూచిం చారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో, వివిధ సంస్థల్లో ఉ ద్యోగాలు చేస్తున్న పూర్వ విద్యార్థులను సంప్రదించి కళాశాల అభివృద్ధికి వారి సహకారం తీసుకోవాలని కోరారు.కళాశాల ప్రాంగణాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దాలని, ఖాళీ ప్రదేశాలను గ్రీన్ ఏరియాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారు లను ఆదేశించారు. అవసర మైన అభివృద్ధి పనుల కోసం సంబంధిత శాఖలు, కార్పొరే షన్ అధికారులతో సమన్వ యం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తాత్కాలిక హామీలకే పరిమితం కాకుండా విద్య, ఉపాధి, మౌలిక వసతులు, ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించే అభివృద్ధి కార్యక్రమా లపై దృష్టి పెడుతోందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. ఐటీఐ నూతన భవన నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేయడం కూడా అదే దిశలో తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు.

వరంగల్ యువతకు నాణ్యమైన సాంకేతిక విద్య, నైపుణ్య శిక్షణ అందించి, స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటీఐని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్య క్రమంలో తెలుగు అకాడమీ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకట నారాయణ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,విజయలక్ష్మి సురేందర్,జక్కుల రవీందర్ యాదవ్,బోడ డిన్న,డివిజన్ అధ్యక్షులు గన్నారపు సంగీత్ నాయకులు అంబేద్కర్ రాజు, గోల్కొండ సాంబయ్య, సృజన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీపై బిజెపి.. బిఆర్ఎస్ పార్టీల నేతలు చేస్తున్న ఆరోపణలు సిగ్గుచేటు..

## అధికారంలో ఉన్నప్పుడు.. ప్రజల కోసం ఏం చేశారు అని ప్రశ్నించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

రేషన్ కార్డులపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తనదైన శైలిలో గట్టి కౌంటర్ ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి బిఆర్ఎస్ పార్టీ నేతలు, కేంద్రంలో మూడుసార్లు అధికారంలో ఉన్న బిజెపి నేతలు ఎందుకు ప్రజా సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి ప్రదర్శించలేదని ఆయన ప్రశ్నించారు. అధికారం లో ఉండి అందినంత ప్రజాధ నాన్ని లూటీ చేస్తున్న, ఈ పార్టీ లకు, మా పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని ఆయన విమర్శించారు. హనుమకొండ లోని తన క్యాంపు కార్యాల యంలో మీడియాతో మాట్లాడు తూ రేషన్ కార్డులపై బిజెపి బిఆర్ఎస్ నేతల విమర్శలు అర్థరహితమని ఆయన అన్నారు. రేషన్ కార్డులపై బీజేపీ ఎంపీలు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడటం సిగ్గుచేటు అని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పు డు రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలపై ఏం చేశారో ముందుగా ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇస్తుంటే, వాటిపై ప్రభుత్వ ప్రతినిధుల ఫొటోలు ఉండటాన్ని తప్పు పట్టడం సరికాదు అన్నారు.

కేంద్రం రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో భారీగా ఆదాయం తీసుకుంటూ, రాష్ట్రానికి తగిన వాటా ఇవ్వడం లేదు అని ఆరోపించారు.కేంద్రం నుంచి వచ్చే నిధులకు ప్రధాని మోదీ ఫొటో పెట్టాలని బీజేపీ నేతలు కోరుతున్నారని, మరి కేంద్రానికి రాష్ట్రం నుంచి వెళ్తున్న పన్నుల పై ఎవరెవరి ఫొటోలు పెడుతు న్నారు అని ఆయన ప్రశ్నించా రు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు రేషన్ కార్డులు, పెన్షన్లు సక్రమంగా అందించలేదని ఆరోపణలు ఉన్నాయి అన్నారు.ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే విమర్శ లు చేయడం తప్ప బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు మరో పని లేదని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమా లను ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కళ్లు మూసుకుని ఉన్నారనుకోవద్దు” అని ప్రతిపక్షాలకు, ఆయన హెచ్చరించారు.పదేళ్ల పాలన లో జరిగిన వైఫల్యాలపై ముం దుగా సమాధానం చెప్పి, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలు, ప్రశ్నా పత్రాల వ్యవహారాలపై గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలను ప్రజలు మరచి పోలేదు.వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ, బీఆర్ఎస్‌కు గట్టి బుద్ధి చెబుతారని, ఆత్మవిమర్శ చేసుకోవాలి అని నాయిని సూచించారు.

# కానరాని కళ్యాణ కట్ట చిరునామా..




(ప్రత్యక్ష సాక్షి, శ్రీ కాళహస్తి)

పంచభూత లింగాలలో ఒకటైన వాయు లింగ క్షేత్రంగా భక్తజనం చేత పూజలు అందుకుంటున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో భక్తులు తలనీలాల మొక్కు తీర్చుకోవాలంటే కళ్యాణ కట్ట చిరునామా కనుక్కోవడం సవాలుగా మారిందని భక్తులు వాపోతున్నారు. ఆలయ పరిసరాలలో ఉన్న కళ్యాణకట్ట ఇరుకైన చిన్న స్థలంలో ఉండటం, సరైన సూచిక బోర్డులు లేకపోవడంతో భక్తులకు కనిపించడం లేదు. రాహు–కేతు పూజలు, ఇతర మొక్కులను తీర్చుకోవడం కోసం దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులు ఆలయంలోకి రాగానే “కళ్యాణకట్ట ఎక్కడ?” అని ఒకరినొకరు విచారించుకోవడం బాధాకరమైన విషయం. ఆలయ సిబ్బంది నుంచి స్పష్టమైన సమాచారం లేకపోవడంతో వృద్ధులు, మహిళలు, పిల్లలతో వచ్చినవారు గంటల తరబడి వెతికి అలసిపోతున్నారు. చివరకు నిస్సహాయంగా ఆలయం బయట ఉన్న ప్రైవేటు బార్బర్ షాపులను ఆశ్రయిస్తున్నారు. అక్కడ ఒక్కొక్కరికి 150 నుంచి 200 రూపాయల వరకు చెల్లించాల్సి వస్తోంది.

కోట్ల ఆదాయం వస్తున్నప్పటికీ మొక్కు తీర్చుకునేందుకు వచ్చే భక్తులకు కనీస వసతులు కల్పించడంలో అధికార యంత్రాంగం అలసత్వం ప్రదర్శిస్తుండటం బాధాకరమైన విషయం. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులను దళారుల చేతిలో మోసపోకుండా కాపాడే వ్యవస్థను ఏర్పాటు చేయడం పై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని భక్తజనం కోరుతున్నారు. తగినన్ని కుర్చీలు, సరిపడా ఫ్యాన్లు లేని కళ్యాణకట్ట ఎక్కడుందో తెలియడం లేదని, కడప నుంచి వచ్చిన భక్తుడు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు నుంచి వచ్చిన భక్తులు భాషాపరమైన సమస్య కారణంగా, కళ్యాణ కట్ట చిరునామా వెతుక్కోలేక, గతి గత్యంతరం లేక, ప్రైవేటు దుకాణాలలో తలనీలాలు సమర్పించుకొని, దోపిడీకి గురవుతున్న సంఘటనలు కోకొల్లలు అని భక్తులు వాపోయారు.

భక్తుల డిమాండ్.. ప్రస్తుతం ఉన్న కళ్యాణకట్టను విస్తరించి, భక్తులు తలనీలాలు సమర్పించిన తరువాత పుణ్యస్నానాలు చేసేందుకు అన్ని సదుపాయాలు కలిగిన, అవసరమైన ఉచిత స్నానపు గదులు నిర్మించాలని భక్తులు కోరుతున్నారు. అలాగే, కళ్యాణకట్టకు సంబంధించిన సమాచారాన్ని తెలిపే సూచిక బోర్డులు ప్రధాన ద్వారాల వద్ద మరియు దేవాలయానికి వచ్చే మార్గాలలో ఏర్పాటు చేయడం పైన అధికారులు దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు. తమ మొక్కులు తీర్చుకోవడానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులు స్నానమాచరించి, దుస్తులు మార్చుకోవడానికి తగిన గదులు నిర్మించాలని భక్తులు కోరుతున్నారు.

# ఆర్టిస్ట్రీ – బ్రాండెడ్ జువెలరీ షోని నిర్వహించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్..



శేరిలింగంపల్లి( ప్రత్యక్ష సాక్షి)

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూమ్‌లో “ఆర్టిస్ట్రీ” బ్రాండెడ్ జువెలరీ షోను నిర్వహిస్తోంది.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారు ఆభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తోంది.అత్యాధునిక కళానైపుణ్యంతో రూపొందించిన ఈ ఆభరణాలు ప్రత్యేకమైన కలెక్షన్‌తో ఆకట్టుకోనున్నాయి.నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారైన వారి అనుభవం, కళాత్మకతకు నిదర్శనంగా నిలుస్తూ,ఈ షోకు “ఆర్ట్ ఇన్ ఎవ్రీ జెవెల్ ”అనే ప్రత్యేకతను కల్పిస్తోంది.ఈ ఆర్టిస్ట్రీ షోను ముఖ్య అతిథులు సీరియల్ యాక్టర్ శోభా శెట్టి,వినియోగదారులు,శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండెడ్ సమాహారం “మైన్” ధృవీకరించిన వజ్రాభరణాలు, వివాహం మరియు పార్టీ సందర్భాల కోసం “ఎరా”అనెస్ట్ వజ్రాలతో కూడిన వివిధ శ్రేణి,“ప్రిఫెక్ట్” జాతిరత్నాభరణాల సముదాయం,“ఎలిత్” హస్తకళా నైపుణ్యంతో తయారైన ఆభరణాలు,“జోయల్”ఆధునిక డిజైన్లతో తీర్చిదిద్దిన ఆభరణాలు,“డైమన్” భారతీయ ఫ్యాషన్ సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు,అలాగే చిన్నారుల కోసం“స్టార్లెట్” పిల్లల ఆభరణాలు సమకూర్చారు.ఈ ప్రత్యేక ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూమ్‌లో 14 ఆగస్టు నుండి 24 ఆగస్టు 2026 వరకు నిర్వహించబడుతుంది.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లోని ఈ బ్రాండెడ్ కలెక్షన్ తమ వినియోగదారులకు 12 నాణ్యమైన వాగ్దానాలను అందిస్తుంది.ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు,నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టిక,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,ప్రతి బంగారు ఆభరణాన్ని తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై ఉన్నత్య తరుగుదల,వజ్రాభరణాల మార్పిడిపై 100 శాతం విలువ, మూడు శాతం బి.ఏ.ఎస్.హాల్‌మార్క్‌తో ధృవీకరించబడిన స్వచ్ఛమైన (హ్యు ఐ డి)బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన వజ్రాలు మరియు జివా ధృవీకరించిన వజ్రాభరణాలు వంటి ప్రత్యేక హామీలను అందిస్తోంది.అదనంగా,బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను కూడా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అందిస్తోంది.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో శ్రావణ శోభ..

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

అన్ని మాసాలలో శ్రావణ మాసానికి ప్రత్యేకత ఉన్న దని మరియు ఈ మాసంలో వివిధ రకాల పూజలను నిర్వహించడం జరుగు తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల లో శ్రావణమాసాన్ని పుర స్కరించుకుని శుక్రవారం నిర్వహించిన శ్రావణ శోభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శ్రీగౌరీ మాతకు పూజా కార్య క్రమాన్ని నిర్వహించి వేడు కలను అట్టహాసంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో పలు దానధర్మాలను సైతం చేసి ఆయుష్షును పెంచుకోవడం, పుణ్యఫలాలను పొందడం ప్రత్యేకమని వారు చెప్పారు. శ్రావణమాసం అత్యంత పవిత్రమైనదని మరియు బ్రాహ్మణుల యొక్క మార్గ దర్శకాన్ని అనుసరిస్తూ చాలా మంది విశేష ఫలితా లను అనుభవిస్తారని మరియు ఆలయాలను సందర్శించి దానాలను చేస్తారని ఆయన తెలిపారు.




శ్రీవరలక్ష్మి శుక్రవారం, నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి, శ్రీకృష్ణాష్టమి, శివారాధన, విష్ణు ఆరాధన, గౌరీదేవి పూజ సైతం ఈ మాసంలోనే ఘనంగానే జరుపుకుంటారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హమాలీలకు ప్రమాద బీమా 25 లక్షలు ఇవ్వాలి

## పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలి : జిల్లా అధ్యక్షుడు గోమాస ప్రకాష్




పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి

మంచిర్యాల జిల్లా హమా లీలకు ప్రమాద భీమా 25 లక్షలు ఇవ్వాలని హమాలీలకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని,పెన్షన్ నెలకు 6000 రూపాయలు ఇవ్వాలని హమాలీ కుటుంబ సభ్యులకు విద్య ,వైద్యం సౌకర్యాలు కల్పించాలనీ ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు గోమాస ప్రకాష్ అన్నారు. హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రమాద బీమా, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇయ్యాలని, వారి సమస్యలనుపరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నస్పూర్ మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తాసిల్దార్ ఎస్.సంతోష్ కు వినతిపత్రం అందజేశారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్ హమాలి,బజార్ హమాలి, గోడౌన్స్ హమాలి, ఐకెపి, గ్రామీణ హమాలీ లందరూ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాటంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు ఎం సురేందర్, జి మొగిలి, ఎం చంద్రయ్య, బి.మొగిలి, పోశం,శేఖర్, సంపత్, యు. చంద్రయ్య, రమేష్, మల్లేష్ రఘు, ఓదన్న, మిడివెల్లి రాజ్ కుమార్ సిఐటియు జిల్లా నాయకులు తదితరులు,పాల్గొన్నారు.

# వరంగల్ బార్దన్ మర్చంట్ అసోసియేషన్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

## సంఘం అభివృద్ధికి కృషి కోరే వెంకటస్వామి





ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ బార్దన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగినది వరంగల్ నగరంలో గల దసరా రోడ్డు కరీమాబాద్ లో గల పరపతి సంఘం భవనంలో శుక్రవారం రోజున బార్దర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి వేద ప్రకాష్, మరియు సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్ కోశాధికారి అల్లి సంపత్ కో ఆప్షన్ నెంబర్ రాయి శెట్టి సత్యనారాయణ అతిథిగా హాజరయ్యారు అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ముంజ సాయి బాబా ఒక్కొక్కరితో కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం నూతన అధ్యక్షుడు కోరే వెంకటస్వామి సబా అధ్యక్షతన వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బార్దన్ సంచులతో ఆర్తి వ్యాపారులకు ప్రొప్రదమంగా ధాన్యం కొనుగోలుకు బార్దర్ ఎంతగానో అవసరమని అన్నారు నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ బార్దాన్ మార్చంట్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షునిగా నాకు ఈ అవకాశం ఇచ్చిన బార్దన్ సంఘం గౌరవ సభ్యులందరికీ కృతజ్ఞతలు అని అన్నారు సంఘం బాధ్యత మా కు ఇచ్చినందుకు ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోరే వెంకటస్వామి ఉపాధ్యక్షుడు చిట్టి మల్ల రవికుమార్ ప్రధాన కార్యదర్శి మంద రమేష్ సహాయ కార్యదర్శి దానం సతీష్ కోశాధికారి పరిమళ విజయ్ కుమార్ ఆర్గనైజర్స్ జంజీరాల మొగిలి కమిటీ మెంబర్స్ కోరే కుమారస్వామి చిరునోముల కృష్ణ సంక సీతారామాంజనేయులు దానం శ్రీను,గోనె రాము, ఆకుతోట రాజు, రమేష్, కదారి కుమార్ మండల నరసింహా రాములు మండల రవి బార్దాన్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో 24గంటల ఏకాహం భజన..






డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం 24 గంటలఎక్కహాసం భజన కార్యక్రమాన్ని 12 టీంల కళాకారులు ప్రారంభించారు. ప్రతి టీం కి రెండు గంటల చొప్పున ఈ భజన కార్యక్రమంలో కళాకారులు 24గంటల పాటు భక్తి పాటలతో శుక్రవారం ఉదయం నుండి శనివారం ఉదయం వరకు 24గంటల భజన పూర్తవుతుందని భజన మండలి సభ్యులు తెలిపారు.

భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండగట్టయ్య ఆలయ కమిటీ సభ్యులు ధర్మకర్త దేవోజు పూజారి రాజశేఖర్ చారి సరోజన కోటేశ్వర చారి సహకార సభ్యులు శేఖర్ స్వామి బి తిరుపతి గంగారపు గౌతమ్ గద్దం రమేష్ పవన్ కుమార్ రాంపల్లి సుదర్శన్ రమణాచారి అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# భద్రకాళి ఆలయంలో శ్రావణ మాస మొదటి శుక్రవారం భక్తులతో కిటకిటలాడిన ఆలయం

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి దేవాలయానికి పోటెత్తారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఓడిబియ్యం పోసి అమ్మవారికి చీరలు సమర్పించారు. భక్తులు ఉదయం నుండి అమ్మవారి దర్శనమునకు బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు మరియు ప్రసాద వితరణ ఏర్పాట్లు ఈ.ఓ రామల సునీత ఏర్పాటు చేశారు.

ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ మరియు ఎకౌంట్స్ అడిషనల్ డైరెక్టర్ పద్మజ తదితరులున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహింపజేశారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# గంజాయి మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు : మందమర్రి సిఐ రమేష్

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గద్దెరేగడి, ప్రాంతాల్లో మందమర్రి సీఐ రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం నార్కోటిక్ డాగ్స్ సాయంతో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి సాగు చేస్తున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలు, మామిడి తోటలను క్షుణ్ణంగా పోలీసులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా మందమర్రి సీఐ రమేష్ మాట్లాడుతూ గంజాయి సాగు లేదా మాదకద్రవ్యాల అక్రమ , నిలువ, రవాణా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని గంజాయి సాగు చేసిన అక్రమ రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో



రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ నార్కోటిక్ డాగ్ హ్యాండ్లర్ వేణుగోపాల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సుల్తానాబాద్‌లో ఘనంగా స్వాతంత్ర్యసమరయోధుల ఫోటోలు, పత్రికా వ్యాసాల ప్రదర్శన..





ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానీయుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ‘ఎర్త్ ఫౌండేషన్’ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలు, నాటి చారిత్రక సంఘటనలకు సంబంధించిన పత్రికా వ్యాసాల ప్రదర్శనను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి సందర్శించి “ఎర్త్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ ఫోటో ఎగ్జిబిషన్ చాలా అభినందనీయం అని అన్నారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమ కాలం నాటి పత్రికా కథనాలను చూస్తుంటే, ఆనాటి పోరాట ఘట్టాలు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయి. ఇలాంటి చారిత్రక ప్రదర్శనలు విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయి,” అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో దాదాపు 600మంది వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు విచ్చేసి తిలకించారు. ప్రదర్శనను సందర్శించిన విద్యార్థులకు స్వాతంత్ర్య సమర స్ఫూర్తిగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ కలవేణి శ్రీనివాస్, ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఇంచార్జి బుచ్చిబాబు, ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాజు, శ్రీనివాస్, శ్రీధర్, అలాగే పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు నిష్పక్షపాతంగా ఉండాలని ఎమ్మార్వోకి వినతిపత్రం..



ఎమ్. లక్ష్మి, ప్రత్యక్ష సాక్షి (కూకట్‌పల్లి)

కూకట్‌పల్లి మండల పరిధిలో జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరుతూ సీనియర్ జర్నలిస్టులు మండల రెవెన్యూ అధికారి అశోక్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాల కేటాయింపులో అర్హత, సీనియారిటీ, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం పారదర్శకంగా కేటాయింపులు చేపట్టాలని కోరారు. ఏ విధమైన రాజకీయ, వ్యక్తిగత లేదా ఇతర ప్రభావాలకు తావులేకుండా అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ను కలిసి ఇదే విషయం పై వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. సీనియారిటీ ఆధారంగా పరిశీలిస్తాం: ఎంఆర్ఓ వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఆర్ఓ అశోక్‌కుమార్ స్పందిస్తూ.. జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని తెలిపారు. అర్హత, సీనియారిటీ, క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రక్రియను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా సంబంధిత అంశాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కట్టెల మల్లేష్, సి. హెచ్. రామారావు, మండపాక కళ్యాణ్ చక్రవర్తి, దాదె వెంకట్, ఎం.ఎస్. ఆనంద్‌రావు, అంబటి వెంకట్, జంగాల నాగార్జున, బి. శంకర్ పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాత శ్రావణ మాస బోనాలు బోనమెత్తిన చైర్ పర్సన్ సంధ్యారాణి..

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి , రామకృష్ణాపూర్

పట్టణంలోని ఆర్కే 1 మార్కెట్ ఏరియాలో స్వయంభూగా వెలిసిన శ్రీ దుర్గామాత ఆలయంలో మొదటి శ్రావణ శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దుర్గామాతకి డప్పు చెప్పులతో బోనాలు సమర్పించారు ఆలయ పూజారి సాయినాథ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ప్రతి ఇంటి నుండి మహిళ భక్తులు నెత్తిన బోనమెత్తుకుని డప్పు చప్పులతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్ పర్సన్ డాక్టర్ సంధ్యారాణి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్ గౌడ్ కట్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ దుర్గామాత ఓ భక్తురాలికి కలలో కనిపించి శ్రావణ శుక్రవారం స్వయంభుగా పుట్టలో నుంచి శ్రీ దుర్గామాత వెలిసిందని భక్తుల సహకారంతో అమ్మవారికి ఆలయం నిర్మిస్తున్నామని ప్రతి శ్రావణమాసంలో మొదటి శుక్రవారం అమ్మవారికి ఘనంగా బోనాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్





నాయకులు గాండ్ల సమ్మయ్య కౌన్సిలర్లు వీనంక శ్రీనివాస్ అర్నె సంధ్య ఆలయ కమిటీ సభ్యులు ఆకుతోట బాపు సత్తన్న, బేతి రమేష్, మల్లం సుధాకర్, తిరుపతి రమణ, సిహెచ్ రమేష్ విలాస్, పిల్లి సతీష్, ఆశనవేని సత్యనారాయణ అధిక సంఖ్యలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ముప్పై ఏళ్ల ఉద్యమ జ్వాల.. మౌనంగా ఉన్న గొంతులకు మాట నేర్పిన మాదిగ ఉద్యమం..





యాదవరావు ప్రత్యక్ష సాక్షి నిజామాబాద్

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అను బంద సంఘాల జిల్లా సమావేశం నిజామాబాద్ జిల్లాలో ఆర్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిజామా బాద్ జిల్లా ఇంచార్జి మాసాయి పేట యాదగిరి మాదిగ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ అణచివేత చీకట్లలో అక్షరమై వెలిగిన ఉద్యమం ముప్పై ఏళ్ల అడుగుల్లో ఎన్నో గుండెల గర్జనలు, ముప్పై ఏళ్ల పోరా టంలోఎన్నో కన్నీటి చరిత్రలు వంగలేదు ఆగలేదు వెనక్కి ఒక్క అడుగు వేయలేదు..

న్యాయం కోసం నడిచిన బాటలో నిరాశకు చోటివ్వ లేదు మందకృష్ణ అన్న అడుగు పడితే మాదిగ గుండె మేల్కొంటుంది ఆయన గొంతు గర్జిస్తే అణగారిన ఆశ మేల్కొం టుంది రిజర్వేషన్ కోసం మాత్రమే కాదు ఒక్కటే సమానత్వం కోసం మా పోరాటం హక్కుల కోసం కాదు ఒక్కటే తరతరాల భవిష్యత్తు కోసం మా సంకల్పం అని ఆయన గుర్తు చేశారు. మన ఉద్యమ పయనం న్యాయం దక్కే వరకు పోరాటం సమానత్వం వచ్చే వరకు పోరాటం మన పిల్లల భవిష్యత్తు వెలిగే వరకు ఈ ఉద్యమ జ్వాల కాబట్టి జిల్లా నాయకులు, నియోజకవర్గ ఇంచార్జిలు, మండలాల ఇంచార్జిలు, తప్పనిసరిగా ఆయా గ్రామాల కమిటీలు, మండలాల కమిటీలను తప్పకుండా వేయాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మాసాయి పేట యాదగిరి మాదిగ, జిల్లా టౌన్ ఇంచార్జి పోశెట్టి మాదిగ, సీనియర్ నాయ కులు నాగభూషణం, భూమయ్య, పద్మ, యమున సావిత్రి, ఎర్రోళ్ల యాదవరావు మైత్రి గంగారం నియోజకవర్గ ఇంచార్జి లు, ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్కవుట్ చేద్దాం ఫ్రెండ్స్..



'జిమ్‌కు ఎందుకు వెళ్తున్నావ్?' అని ఎవరినైనా అడిగితే.. స్లిమ్ కావడానికనో.. కండలు పెంచడానికనో సమాధానం చెప్పడం సహజం. కానీ, నేటి యంగ్ తరంగ్‌లు దీనికి భిన్నంగా స్పందిస్తున్నారు. 'ఫిట్‌నెస్ కోసం మాత్రమే కాదు.. ఫ్రెండ్‌షిప్ కోసం కూడా' అని చెబుతున్నారు. జిమ్‌లో కేవలం చెమటలు కక్కడమే కాదు.. చనువుగా మాటలూ కలుపుతున్నారు. కండలు మాత్రమే కాదు.. నెట్‌వర్క్ కనెక్షన్లూ పెంచుకుంటున్నారు. 'ఫిట్‌నెస్.. ఫ్లెక్సింగ్.. ఫ్రెండ్‌షిప్' అన్నీ కలిపి జెన్ జెడ్ కొత్త ట్రెండ్‌ను ఫాలో అవుతున్నది. ఆన్‌లైన్‌లో దొరికే దోస్తుల కన్నా.. జిమ్‌లో కలిసే ఫ్రెండ్ బెస్ట్ అంటున్నది నేటి తరం. ఇతర వేదికల్లో పరిచయాలైన తర్వాత.. అభిరుచులు కలిస్తేనే స్నేహం చిగురించే అవకాశాలు ఉంటాయి. అదే జిమ్ స్నేహాల్లో అందరి కామన్ మంత్రం ఫిట్‌నెస్. అభిరుచులు కలిసిన తర్వాత అభిప్రాయాలు కలవడం ఎంతసేపు? అందుకే, జిమ్ స్నేహాలు ఇటీవల తెగ వర్కవుట్ అవుతున్నాయని పలు డేటింగ్ యాప్‌లు నిర్వహించిన సర్వేల్లో తేటతెల్లమైంది. డేటింగ్ యాప్ బంబుల్ 'ఫిట్‌నెస్ సెంట్రిక్ డేట్స్' కోసం క్యాంపెయిన్లు కూడా మొదలుపెట్టింది. వీళ్లు నిర్వహించిన ఓ సర్వేలో 52 శాతం జెన్ జెడ్ ఇండియన్ సింగిల్స్.. ఫిట్‌నెస్ సెంట్రిక్ డేట్‌కి ఆసక్తి చూపిస్తున్నారట. 95 శాతం మంది 'స్పోర్ట్స్ ఫస్ట్ డేట్'కి ఓటేస్తున్నారట. తమ పార్ట్‌నర్‌కు గానీ, ఫ్రెండ్‌కు గానీ ఆటలపై మోజు లేకుంటే 44 శాతం మంది వారితో 'డీల్ బ్రేకప్' అని నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారట. అంతేకాదు, వర్కవుట్ ప్లేస్‌లో చిగురించిన స్నేహాలు.. యువతను జిమ్‌కు ఉత్సాహంగా వెళ్లడానికి ప్రేరణగా నిలుస్తున్నాయట కూడా!

**కొంగుముడి దాకా..:** 2024లో స్పోర్ట్ అండ్ ఫిట్‌నెస్ యాప్ స్ట్రావా విడుదల చేసిన 'ఇయర్ ఇన్ స్పోర్ట్' సర్వే రిపోర్ట్ ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. ఈ సర్వేలో పాల్గొన్నవారిలో 58 శాతం మంది తమకు జిమ్‌లో కొత్త ఫ్రెండ్ కలిశారని చెప్పుకొచ్చారు. ఇక ప్రతి ఐదుగురిలో ఒకరు తమ వర్కవుట్ ఫ్రెండ్‌తో డేటింగ్‌కు కూడా వెళ్తున్నారని వెల్లడైంది. వీరిలో కొందరు కొంగుముడి కూడా వేసుకుంటున్నారట. పబ్ కన్నా.. జిమ్‌లో ఏర్పడే పరిచయాలు సురక్షితం, సున్నితం, ఉపయోగకరం అని ఈ జనరేషన్ భావిస్తున్నది. జిమ్‌లు కొందరికి డేటింగ్‌కు దారి చూపితే.. మరికొందరికి కెరీర్ నెట్‌వర్కింగ్ హబ్‌లా పనిచేస్తున్నాయి. 'నా జిమ్ ఫ్రెండ్ ద్వారా నాకు జాబ్ రిఫరల్ కూడా వచ్చింది' అని హ్యాపీగా పోస్టు చేస్తున్నారు పలువురు.

**సోషల్ క్లబ్స్‌గా..:** నయా జనరేషన్ ఆసక్తులను గమనించిన జిమ్ నిర్వాహకులు తమ కార్యకలాపాల్లో మార్పులు తీసుకొస్తున్నారు. కల్ట్‌ఫిట్ లాంటి సంస్థలు క్లయింట్స్ కోసం గ్రూప్ వర్కవుట్స్ అందిస్తున్నాయి. మైక్రో ఈవెంట్లు, జాయింట్ వర్కవుట్స్, టీమ్ బేస్డ్ ఇలా రకరకాల చాలెంజెస్‌ని పరిచయం చేస్తున్నాయి. జిమ్‌లో చిగురించిన బంధాలు మరింత బలపడటానికి క్రాఫ్ట్ వర్క్‌షాప్స్, మారథాన్స్, పెయింటింగ్ సెషన్స్ కూడా నిర్వహిస్తున్నాయి. అందుకే, జిమ్ అంటే తమకు రొటీన్ కాదనీ, రిలేషన్స్‌కు వారధి అని భావిస్తున్నారు యువతీయువకులు. కలిసి వర్కవుట్ అయినప్పుడు కలిసి జీవించేందుకు ఇష్టపడుతున్నారు. ట్రెడ్‌మిల్‌పై పరుగులు తీస్తూ.. ట్రెండింగ్‌గా పార్ట్‌నర్‌ని వెతుక్కుంటున్నారు. మొత్తంగా జిమ్ బాట పట్టినవారు ఫిట్‌నెస్ సంపాదించుకోవడంతో పాటు బోనస్‌గా సామాజికంగా యాక్టివ్‌గా మారుతున్నారు. ఈ ట్రెండ్‌ను మనమూ స్వాగతిద్దాం!!

## పెరుగు, బెల్లం మిశ్రమాన్ని

# రోజూ తినండి..

**ఎన్ని లాభాలు కలుగుతాయో మీరే చూస్తారు..**




వేసవి కాలంలో అందరూ చల్లని పదార్థాలను లేదా శరీరానికి చలువ చేసే ఆహారాలను తింటుంటారు. అలాంటి ఆహారాల్లో పెరుగు కూడా ఒకటి. ఈ కాలంలో పెరుగును చల్లగా తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇది మన శరీరంలోని వేడిని తగ్గించి వేసవి తాపం నుంచి ఉపశమనం అందిస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా చూస్తుంది. ఎండ దెబ్బ నుంచి రక్షిస్తుంది. అయితే పెరుగులో కాస్త బెల్లం కలిపి ఇంకా ఎంతో మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగులో బెల్లం కలిపి తినడం వల్ల ఎన్నో పోషకాలను పొందవచ్చు. పెరుగు, బెల్లం మిశ్రమాన్ని తింటే జీర్ణాశయంలో ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. పెరుగు ప్రో బయోటిక్ ఆహారాల జాబితాకు చెందుతుంది. ఇది జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**మహిళల సమస్యలకు..:** పెరుగు, బెల్లం మిశ్రమంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. పెరుగు, బెల్లం మిశ్రమాన్ని తినడం వల్ల మహిళలకు నెలసరి సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అధిక రక్తస్రావం తగ్గుతుంది. ముఖ్యంగా కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. పెరుగు, బెల్లం మిశ్రమం ద్వారా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్న వారు పెరుగు, బెల్లం మిశ్రమాన్ని తింటే మేలు జరుగుతుంది. ఈ మిశ్రమాన్ని తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**నాడీ మండల వ్యవస్థకు..:** పెరుగులో బెల్లం కలిపి తింటే రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అయి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. నాడీ సంబంధ వ్యాధులు తగ్గుతాయి. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఈ మిశ్రమాన్ని తీసుకుంటుంటే పురుషుల్లో లైంగిక పటుత్వం పెరుగుతుంది. శృంగారంలో యాక్టివ్‌గా పాల్గొంటారు. పెరుగు, బెల్లం మిశ్రమంలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. హైబీపీ తగ్గుతుంది. బీపీ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది.

**ఎముకల ఆరోగ్యానికి..:** పెరుగు, బెల్లం మిశ్రమంలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. ఈ మిశ్రమంలో ఉండే ఐరన్ దగ్గు, జలుబు వంటి అనారోగ్య సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు, బెల్లం మిశ్రమంలో పలు రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. ఈ మిశ్రమాన్ని రోజూ తింటే శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. ఇలా ఈ మిశ్రమాన్ని రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే కఫం సమస్య అధికంగా ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రాత్రి పూట తినకూడదు. మధ్యాహ్నం తినాలి.

# ఆత్మవిశ్వాసమే అసలైన ఆస్తి..



ఆత్మవిశ్వాసం.. పిల్లలకు తల్లిదండ్రులు అందించాల్సిన అసలైన ఆస్తి. కాన్ఫిడెంట్‌గా ఉంటేనే.. వారి భవిష్యత్తు బాగుంటుంది. ఎలాంటి సవాళ్లు ఎదురైనా.. ధైర్యంగా ఎదుర్కొనే 'శక్తి' లభిస్తుంది. అయితే.. ఇది రాత్రికి రాత్రే వచ్చేదికాదనీ, తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వారిపై వారికి నమ్మకాన్ని కలిగించాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. వారిపై మీరు చూపించే ప్రేమ, విశ్వాసం, ఇంట్లో వారిని ఎలా చూసుకుంటున్నారు? అనే విషయాలే.. వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయనీ అంటున్నారు. చిన్నచిన్న విషయాల్లో.. నిర్ణయాలను పిల్లలకే వదిలేయండి. బయటికి వెళ్లేటప్పుడు ఏ డ్రెస్ వేసుకోవాలో.. సాయంత్రం స్నాక్స్ కోసం ఏం సిద్ధం చేయాలో.. వారినే నిర్ణయించుకోమని చెప్పండి. వారి నిర్ణయాలను గౌరవించండి. ఈ చిన్న అలవాటే.. పిల్లల్లో సొంతంగా ఆలోచించుకొనే సామర్థ్యాన్ని పెంచుతుంది. భవిష్యత్తులో పెద్దపెద్ద నిర్ణయాలు సులువుగా తీసుకోగలిగే విశ్వాసాన్ని అందిస్తుంది.

చదువుల్లోనైనా, ఆటల్లోనైనా ఫలితం ఎలా ఉన్నా.. పిల్లల ప్రయత్నాన్ని ప్రోత్సహించండి. వారు ఎంత శ్రమిస్తున్నారనేదే ముఖ్యమని గ్రహించండి. చదువుల్లో గ్రేడ్‌లు తెచ్చుకోవడం.. ఆటల్లో కప్పులు కొట్టేయడం మాత్రమే 'విజయం సాధించినట్టు' కాదన్న విషయం వారికి బాల్యం నుంచే నేర్పించండి. ఓడిపోయినప్పుడు కూడా వారి వెన్ను తట్టండి. ఇలాంటి ప్రోత్సాహం.. పిల్లల్లో సానుకూల మనస్తత్వాన్ని పెంచుతుంది. ఎలా గెలవాలో.. సమస్యలు ఎదురైతే ఎలా పోరాడాలో వారికి నేర్పుతుంది. ఎప్పుడూ పరిపూర్ణంగా ఉండలేమనే విషయాన్ని కూడా పిల్లలకు బోధపరుస్తుంది. పిల్లలు స్కూల్‌నుంచి వచ్చినప్పుడో.. మీరు ఆఫీస్‌నుంచి ఇంటికి వెళ్లినప్పుడో.. మీ చిన్నారులను దగ్గరికి తీసుకొని కౌగిలించుకోండి. దీనివల్ల వారు భావోద్వేగానికి లోనవుతారు. వారిలో ఆక్సిటోసిన్ హార్మోన్ స్థాయిలు పెరుగుతాయి. వారి మానసిక స్థితిని మెరుగుపర్చడంలో ఇది సాయపడుతుంది. దాంతో పిల్లలు మానసికంగా మరింత బలంగా తయారవుతారు. రోజూ ఇలా చేయడం వల్ల పిల్లల్లో జీవితం పట్ల సానుకూల దృక్పథం పెరుగుతుంది. ఏ సందర్భంలోనైనా కుటుంబం తనకు అండగా ఉంటుందనే భరోసా కలుగుతుంది. ఇంట్లో సురక్షితంగా ఉన్నామని భావించే పిల్లలు.. మరింత ఆత్మవిశ్వాసంతో పెరుగుతారు. ఒక చిన్న అభినందన.. వారికి కొండంత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. చిన్న విజయమైనా.. మీ ప్రశంస పెద్దగా ఉండాలి. అప్పుడే.. వారిలో పదేపదే ప్రశంసలు పొందాలనే భావన కలుగుతుంది. మీ అభినందనలే.. వారిలో సృజనాత్మకతను వెలికితీస్తాయి. కాబట్టి, మీ పిల్లలు చేసిన ప్రతి మంచి పనినీ అభినందించండి. దీంతో వారు మరిన్ని మంచి పనులు చేయడానికి ఉత్సాహం చూపుతారు. ఆ ప్రయత్నంలో ఓడినా - గెలిచినా అభినందిస్తే.. వారిని మరో ప్రయాణానికి ప్రేరేపిస్తుంది.

## రోజూ రెండుసార్లు మజ్జిగ తాగండి..!


# బరువు తగ్గండి ...!



లావుగా ఉండటం తప్పుకాదు. కాని తగ్గటం చాలా అవసరం ...! అందుకని ఉపవాసం ఉండకూడదు. కానీ ఒళ్ళు పెంచే ఆహారం తినకూడదని తెలుసుకోవాలి. శరీరపు బరువు సమతుల్యమై.. శరీరాకృతి పాడవకుండా ఉండాలంటే.. ఆత్మస్థైర్యం ఉండాలి. ఇంకా శరీరపు బరువును పెంచే నెయ్యి, తీపి పదార్థాలు, పెరుగు, మాంసం, వేపుడు కూరలు, నూనె వస్తువులు ముఖ్యంగా వేరుశెనగ నూనె, దుంపకూరలు, మినుముతో చేసే పదార్థాలు తినకండి. మజ్జిగ ఒళ్ళను పెరగనివ్వదు. రోజూ రెండుసార్లు మజ్జిగ తాగండి.

అన్నం తినేముందు కనీసం నాలుగు గంటలు రాగి చెంబులో నిల్వ ఉంచిన నీటిని కొంచెం తాగండి. రోజూ పరగడుపున అరగ్లాసు గోరు వెచ్చని నీళ్ళలో చెమ్చాన్నర తేనె కలుపుకుని తాగండి. మధ్యాహ్నం నిద్రపోకండి. రాత్రి అన్నం తిన్నాక కనీసం వంద అడుగులు నడిచి అప్పుడు పడుకోండి.. ఇంకా అర గంట సేపు నడవటం, సూర్య నమస్కారాలు చేయడం మంచిది. ఇంకా మిరియాలు, అల్లం, పిప్పళి, ఉసిరికాయ, నిమ్మకాయ, జీలకర్ర, ధనియాలు, వాము.. వీటిని ఆహారంలో చేర్చుకోవాలి. చారు, కూర, పుదీనా చట్నీలో వీటిని చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చునని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

# కలవర పెడుతున్న గుండె పోట్లు



మేడ్చల్ : యువత గుండెలయ తప్పుతోంది. మూడు పదుల వయస్సులోనే గుండెపోటు రావడం కలవరానికి గురిచేస్తోంది. మేడ్చల్ - మల్కాజిగిరిలో పదిహేను రోజుల వ్యవధిలోనే ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థులు క్రికెట్ ఆడుతూ గుండెపోటుకు గురవ్వడం.. వారి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చింది. యువకుల గుండెలు ఒక్కసారి ఆగిపోయి మృత్యువాత పడటం చర్చనీయాంశంగా మారింది. చిన్న వయస్సులో గుండెపోటు రావడానికి కారణం మన జీవనశైలి, ఆహారపు అలవాట్లేనని, విపరీతమైన ఒత్తిడి (స్ట్రెస్), కలుషిత నీరు, గాలి, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యపానం ప్రధాన కారణాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన యువకుడు (32) స్నేహితులతో కలిసి కీసర మండలం రాంపల్లి దాయరలోని త్యాగి స్పోర్ట్స్ వెన్యూ గ్రౌండ్‌లో క్రికెట్ ఆడేందుకు (ఈ నెల 20న) వచ్చాడు. క్రికెట్ ఆడుతుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. గమనించిన అతని స్నేహితులు అంబులెన్స్ సహాయంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలపడంతో పోలీసులకు సమాచారం అందించారు.

సీఎంఆర్‌లో ఇద్దరు విద్యార్థులు..: మేడ్చల్‌లోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఈ నెల 4న వినయ్ అనే విద్యార్థి గుండెపోటుతో మృతి చెందాడు. స్నేహితులతో కలిసి సాయంత్రం కళాశాల మైదానంలో క్రికెట్ ఆడుతున్నాడు. మైదానంలో ఫీల్డింగ్ చేస్తుండగా, గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకులాడు. స్నేహితులు ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 8న సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలలో సీఎస్ఈ సైబర్ సెక్యూరిటీ మూడో సంవత్సరం చదువుతున్న తుప్రాన్‌కు చెందిన సుమంత్‌కు కళాశాలకు రాగానే ఛాతిలో నొప్పి వచ్చింది. కళాశాల సిబ్బంది, స్నేహి తుల సహాయంతో సుమంత్‌ను సమీపంలోని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు సుమంత్‌కు వైద్యం చేసి, బాగానే ఉందని వెళ్లవచ్చున పంచించారు. మళ్లీ మధ్యాహ్నం సుమంత్ కు తీవ్రమైన గుండె నోప్పి రావడంతో తిరిగి మళ్లీ హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు.

కారణాలివే..: చిన్న వయస్సులో గుండెపోటుకు గురవడానికి వైద్యులు అనేక కారణాలు చెబుతున్నారు. బీజీ బీజీ జీవితాల కారణంగా శారీరక శ్రమ కరువైపోతున్నది. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకశ్రమ ఉండాలన్నది గ్రహించాలి. కరోనరీ హార్ట్ సంబంధిత మరణాల్లో దాదాపు 35 శాతం శారీరకశ్రమ లేకపోవడం వల్లనే అంచనా వేస్తున్నారు. చదువులో తీవ్రమైన ఒత్తిడికి (స్ట్రెస్) గురవడం. ఫాస్ట్ పుడ్, రక్తంలో చెడు కొలస్ట్రాల్ ఎక్కువగా ఉండటం. రెండు పదుల వయస్సులోనే మధుమేహం వ్యాధి వచ్చిన గుర్తించకపోవడం. శరీరం అధిక బరువు కారణంగా ధమనుల్లో కొవ్వు పదార్థాలు పేరుకుపోయేందుకు దారి తీస్తుంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు దెబ్బతిన్నట్లయితే అది గుండెపోటుకు దారి తీయవచ్చు. తల్లిదండ్రులకు గుండె జబ్బులు ఉంటే, వారి పిల్లలకు చిన్నవయస్సులోనే గుండె జబ్బుల బారిన పడే అవకాశం ఉంది. వాతావరణ కాలుష్యం కూడా గుండె జబ్బులకు దారితీస్తుంది. స్మోకింగ్, ఆల్కహాల్ సేవించడం వల్ల కూడా రావచ్చు. సిగరేట్ స్మోకింగ్ అలవాటు ఇటీవల ఎక్కువైంది. ఫ్యాషన్‌గా యువకులు సిగరెట్ స్మోకింగ్ చేస్తూ.. తమ ఆరోగ్యాన్ని ప్రమాదంలో నెట్టేసుకుంటున్నారు. సిగరెట్‌లో ఉండే రసాయనాలు రక్తాన్ని చిక్కగా చేస్తాయి. అలా చిక్కగా మారడం వలన సిరలు, దమనుల లోపలి గోడల్లో గడ్డలు ఏర్పడతాయి. సిరలు, ధమనుల్లో గడ్డకట్టి రక్త ప్రవాహాన్ని అడ్డుకోవడం వలన గుండెపోటు ప్రమాదం పెరుగుతోంది.

ఇవి పాటిస్తే మేలు..: గుండె జబ్బుల బారిన పడకుండా ఉండాలంటే జీవన శైలిని మార్చుకోవాలి. పనిలో ఒత్తిడి తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. యోగా, ధ్యానం వంటి వాటి పై దృష్టి సారించాలి. శారీరక శ్రమ కలిగేలా రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్, వ్యాయామం చేయాలి. తల్లిదండ్రులకు గుండె జబ్బులు ఉన్నవారు 30 ఏళ్లు దాటిన తర్వాత హార్ట్ చెకప్ తరచూ చేయించుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి, ఫాస్ట్ పుడ్, నూనె ఎక్కువగా వినియోగించిన ఆహారం తీసుకోరాదు.

వయస్సుతో సంబంధం లేదు.. డాక్టర్ శ్రీనివాస్, గుండె సంబంధిత వ్యాధి నిపుణులు: వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు వస్తోంది. మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి, కంటి నిండా నిద్రలేకపోవడం వంటివే హార్ట్ ఎటాక్‌కు కారణం. మంచి ఆహారం, రోజుకు 8 గంటల నిద్ర, క్రమం తప్పకుండా వ్యాయామం వంటివి చేస్తే హార్ట్ ఎటాక్, ఇతర రోగాలు కూడా దరిచేరవు.

## గోటి అంచున వసంతం!



రుతువుల్లో అందమైనది ఏదీ అంటే వసంతానికే ఓట్లు ఎక్కువ పడతాయి. ఆకురాల్చడం నుంచి అందమైన పూలు పూసే దాకా సాగే కాలపు ముచ్చటైన మజిలీ ఇది. లేలేత చిగుళ్లు, చూడచక్కని వర్ణాల్లో విరబూసే విరిబాలలూ ఇక్కడి అలంకారాలు. అందుకే వసంతం అంటే ఓ ప్రత్యేకత. మనసును కట్టిపడేసే ఆ సౌందర్యాన్ని ఫ్యాషన్ మాత్రం ఎందుకు వదిలేస్తుంది! లేత తమలపాకులను పోలిన స్త్రీల గోటి మీద ప్రదర్శించి తన తరహాలో ప్రకృతికి కితాబునిస్తుంది. అందుకే ఇప్పుడు 'స్ప్రింగ్ నెయిల్స్' అన్నది కొత్త నెయిల్ ట్రెండ్. లేలేత వన్నెలు, చిన్ని చిన్ని పువ్వులు గోళ్ల మీద ముద్రించడమే ఇందులో ప్రత్యేకత. లేత గులాబీ, ఆకాశ నీలం, గోధుమ వన్నెలు ఎక్కువగా ఉంటాయిందులో. దాని మీద లేత చిగుళ్లు, చిట్టి పుష్పాలను నెయిల్ ఆర్ట్‌లాగా వేస్తారు. బంగారు రంగు ఫినిషింగ్‌లు, సన్నటి చుక్కల్లా మెరిసే కుందన్ల జోడింపులు అదనపు హంగులు. మొత్తానికి చూడగానే వసంతపు అందం గోటి మీద ప్రతిబింబించడమే ఈ ట్రెండ్ లక్ష్యం. మరి మీరూ వేస్తారా వసంతపు రంగులు?!

## మల్లన్న గండి రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా పంట కాలువలకు సాగు నీరు విడుదల చేసిన మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చిల్పూర్, స్టేషన్ ఘనపూర్ మండలాల పరిధిలోని మల్లన్న గండి రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంట కాలువలకు నీటి పారుదల శాఖ అధికారులు,రెండు మండలాల ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి సాగు నీరు విడుదల చేశారు.ఈ సందర్భం గా రిజర్వాయర్ లోని గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కుంకుమలు సమర్పించారు. స్వయం గా కుడి కాలువ గేట్లు లేపి నీటిని విడుదల చేశారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ప్రస్తుత కరువు పరిస్థితులలో దేవాదుల ఎత్తిపోతల పథకం ఉమ్మడి వరంగల్ జిల్లాకు వరప్రదాయ నిగా మారిందని తెలిపారు. ధర్మసాగర్, ఘనపూర్, మల్లన్న గండి, అశ్వరావుపల్లి, నవాబ్ పేట తో పాటు బొమ్మకూరు, చిటకోడూ రు రిజర్వాయర్ ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు సాధ్యమైనంత వరకు సాగు నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలోని ఏ ప్రాజెక్టు నుండి కూడా సాగు నీరు విడుదల చేయడం లేదని కేవలం దేవాదుల ప్రాజెక్ట్ నుండి మాత్రమే పంటలకు సాగు నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. నెల రోజుల నుండి ప్రతీ రోజు దేవాదుల మోటార్ల ద్వారా పంపింగ్ పరిశీలిస్తూ అధికారు లతో సమన్వయం చేసుకుం టూ రిజర్వాయర్లలో నీటిని నింపడం వల్లే ప్రస్తుతం సాగు నీటి విడుదల సాధ్యం అయిందని అన్నారు.

రిజర్వా యర్లలో 50శాతం వరకు నీటి నిలువలు ఉన్నాయని కావున ఆన్ అండ్ ఆఫ్ పద్దతిలో సాగు నీటి విడుదల చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. 15 రోజుల పాటు నీటి విడుదల చేసి మరో 15రోజులు రిజర్వా యర్లలో నీటిని నింపడం జరుగుతుందని వెల్లడించారు. పంట కాలువల ద్వారా వచ్చే నీటిని రైతులు పొదుపుగా వాడుకొని పంటలను కాపాడు కోవాలని సూచించారు. ఆరు తడి పంటలు, ఇప్పటికే నాట్లు పూర్తి చేసి సాగు చేసుకున్న వరి పొలాలకు మాత్రమే నీటి వినియోగించుకోవాలని కొత్తగా వరి నాట్లు వేసి ఇబ్బందులు పడవద్దని విజ్ఞప్తి చేశారు. కాలువల ద్వారా వచ్చే నీటిని నిరూపయోగం కాకుండా ప్రజా ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు సమన్వయం చేసుకొని కాలువల వెంట పర్యవేక్షించా లని తెలిపారు. నియోజక వర్గంలోని ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించి పంటలను కాపాడటమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్, ఘనపూర్ మండలాల వివిధ గ్రామాల సర్పంచులు, నీటి పారుదల శాఖ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల అభివృద్ధికి కృషి..

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఆలయల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం కడిపి కొండలోని శ్రీ చంద్ర మౌళిశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనుల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయంలో జరుగు తున్న మూలవిరాట్ విగ్రహ జీర్ణోదరణ పూజలో పాల్గొన్నా రు.ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి శాలువా లతో సన్మానించి స్వాగతం పలికా రు.ఈ శివాలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా, గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అంది స్తామని తెలిపారు.ఆలయ అభివృద్ధి కోసం భక్తుల సౌకర్యాలు పెంచడానికి కమిటీ సభ్యులు కృషి చేయాలన్నా రు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ ప్రెసిడెంట్ కర్ర హరీష్ రెడ్డి, 44వ డివిజన్ ప్రెసిడెంట్ సదానందం యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ, మాజీ డివిజన్ ప్రెసిడెంట్ సట్ల సదానందం,సోషల్ మీడియా కోఆర్డినేటర్ సతీష్,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ప్రణయ్,మండల పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మంద రమేష్, సీనియర్ నాయకులు కోటేశ్వర్, ఎడ్ల రాజమల్ల రెడ్డి, మహిళ నాయకులు నీలం రజిని, ప్రశాంతి,కాయితే కవిత, డివిజన్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు..

## మహిళల సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలి- వేధింపులు సహించవద్దు.. షీ టీమ్స్‌ను ఆశ్రయించండి..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను మందమర్రి షీ టీమ్ పోలీసులు సందర్శించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో జిల్లా షీ టీమ్ ఎస్ఐ. హైమ మహిళా భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం,నిర్వహించారు. కస్తూరిబా గాంధీ బాలికల కోసం షీ టీమ్ సిబ్బంది మహిళల కోసం అమలు చేస్తున్న భద్రతా చర్యలు, ఈవ్‌టీజింగ్,సైబర్ నేరాలు,మానవ అక్రమ రవాణా,ట్రాఫిక్ నియమాలు,టి-సేఫ్ యాప్ షీ టీమ్స్ సేవల గురించి సమగ్రంగా,వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ,హెల్ప్‌లైన్ నంబర్లు డయల్ 100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, కు కాల్ చేయాలని మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385లను తెలియజేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రవణ్,శ్రీలత ప్రిన్సిపాల్ సునీత,ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

## అడవుల పరిరక్షణలో భాగస్వాములమవుదాం..

దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్


తను కష్టాన్ని అనుభవిస్తూ ఇతరులకు సుఖాన్ని అందించేది చెట్టు మాత్రమేనని అలాంటి చెట్లను కాపాడుతూ భవిష్యత్తు తరాల వారికి స్వచ్ఛమైన అడవులను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉ ందని రాయికల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి భూమేష్ తెలియజేశారు. మల్లాపూర్ మండలం లోని మల్లాపూర్ బీట్ పర్యటనలో భాగంగా అక్రమంగా నరికిన టేకు దుంగల డంపును స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేస్తూ అనుక్షణం అడవుల పరిరక్షణ కోసం శ్రమిస్తున్నామని అందుకు ప్రజలందరూ సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గంగారం, బీట్ ఆఫీసర్లు సత్తార్, ఇలియాస్ లు పాల్గొన్నారు.



## తెలంగాణ ధిక్కార స్వరం కాళోజీ..

### సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తన కాలంతో తెలంగాణ గొంతుకై నిలిచిన ప్రజాకవి, ధిక్కార స్వరం కాళోజీ అని, దోపిడి చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుము తం - ప్రాంతం వాడే దోపిడి చేస్తే పాతర వేస్తం అనే కాళోజీ కవితలను నిజం చేసి పాలకుల పని తీరును గమనించి అధికార మార్పిడి చేసిన తెలంగాణ ప్రజలని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ అన్నారు.శుక్రవారం హనుమ కొండలోని కాళోజీ కళాక్షేత్రంను సందర్శించిన సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కాళోజీ దుస్తులను, వారు రాసిన కవితల పుస్తకాలను, కళా కళాక్షేత్రంను పరిశీలించి, కాళోజీ విగ్రహం కు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పిం చారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు కేంద్ర బిజెపి ప్రభుత్వంకు వ్యతిరేకంగా సిపిఐ పాదయా త్రలు చేస్తుందని, శుక్రవారం వరంగల్ సిపిఐ పాదయాత్ర ముగింపు కార్యక్రమానికి రావడం జరిగిందని తెలిపారు. కాళోజీ కళాక్షేత్రం ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్మారకంగా హనుమకొండ (వరంగల్ ట్రై-సిటీ ప్రాంతం)లో నిర్మించిన బహుళ ప్రయోజన సాంస్కృతిక కేంద్రమని అన్నారు. తాను వరంగల్ వచ్చిన సందర్భంగా కాళోజీ కళాక్షేత్రను చూడాలని అని పించిందని తెలుపుతూ 2014 సంవత్సరంలో కాళోజీ ఆడిటోరియంకు శిలాఫలకం వేసినప్పుడు తాను రావడం జరిగిందని గుర్తుచేశారు. అప్పుడు కేసీఆర్ పునాది వేసి నత్తనడకన కూడా దీనిని పూర్తి చేయలేక పోయాడని 2024 కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాళోజీ కవితల్లో ప్రధానమైన కవితల్లో ఒకటి

"దోపిడి చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుము తం-ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం - దోస్తుగా ఉ ండే వారితో మేము ను దోస్తే చేస్తం - ప్రాణమిస్తం ఎంతకు అంత అన్న ధోరణితో బ్రతుకును సాగిస్తం" అనే కవితను ప్రస్తావిస్తూ తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటుతో 2014 అధికారం లోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షల ను మరిచిపోవడం, ముఖ్యంగా తెలంగాణ కవుల్లో ముఖ్యుడైన కాళోజీ నారాయణ రావు కళాక్షేత్రంకు శిలాఫలకం వేసి మరిచిపోవడం దారుణమని, ప్రజాకంటక పాలన కొనసాగిం చడం ద్వారా అధికారం కోల్పోవడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కళా క్షేత్రంను ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యు లు ఎన్ ఎ స్టాలిన్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ల్యాదల్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు..

### 13 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స..

### ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికుల విజ్ఞప్తి...



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో గీత కార్మికుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన గీత కార్మికుడు అంతటి శ్రీనివాస్ ఈ నెల 1న తాటిచెట్టు నుంచి ప్రమాదవశాత్తు కిందపడి పోయాడు. ఈ ఘటనలో ఆయన కు తీవ్ర గాయాలు కాగా, నడుము కు తీవ్ర గాయమై వైద్యుల పర్యవేక్ష ణలో చికిత్స పొందుతున్నారు.ప్ర మాదం జరిగిన నాటి నుంచి గత 13 రోజులుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీనివాస్ చికిత్స పొం దుతున్నాడు. గీత వృత్తినే నమ్ము కుని జీవిస్తున్న శ్రీనివాస్ ప్రమాదా నికి గురికావడంతో కుటుంబ స భ్యులు ఆందోళనకు గురయ్యారు.

ఈ విషయం తెలుసుకున్న సుల్తా నాబాద్ గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో పలువురు గీత కార్మికులు ఆసుప త్రికి వెళ్లి బాధితుడు అంతటి శ్రీని వాస్‌ను శుక్రవారంపరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.గీత కార్మికుల సంక్షేమా నికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీ సుకోవాలని, ప్రమాదానికి గురైన శ్రీనివాస్‌కు తక్షణ ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని ఆదుకో వాలని గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు ప్రభుత్వాన్ని కోరా రు. ప్రమాదాల్లో గీత కార్మికులు తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో వారికి భద్రతతో పాటు మెరుగైన సంక్షేమ సదుపాయాలు కల్పించా లని విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్ దరఖాస్తు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి తహశీల్దార్‌కి మెట్‌పల్లి బీఆర్ఎస్ నేతల వినతి..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లామెట్‌పల్లిహాౌపట్టణంలోశుక్రవారం కోరుట్ల శాసనసభ్యులు డా కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న అర్హులైన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతూ మెట్ పల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెట్ పల్లి తహశీల్దార్హాౌహాౌగారికి వినతిపత్రం అందజేశారు పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా అవసరమైన ఆదాయ మరియు కుల ధ్రువీకరణ పత్రాలను త్వరితగతిన జారీ చేయాలని వారు వినతిపత్రంలో కోరారు. ధ్రువీకరణ పత్రాల జారీ ఆలస్యం కారణంగా వృద్ధులు, పేదలు, అర్హులైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే సంజయ్ గారి సూచనలతో బీఆర్ఎస్ నాయకులు తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు అర్హులైన దరఖాస్తుదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించిహాౌహాౌఆదాయ మరియు కుల ధ్రువీకరణ పత్రాలను వీలైనంత త్వరగా అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మెట్ పల్లి పట్టణ నాయకులు పూదారి సుధాకర్ గౌడ్హాౌహాౌభీమనాతి సత్యనారాయణ ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్ మొరపు తేజ లంక గంగాధర్ ఆకుల ప్రవీణ్ విష్ణు జక్కం బాబు ధ్యావన పెల్లి ప్రసాద్ జావిద్ శ్యామ్ రమేష్ మహేష్ మొరపు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న నూతన కోర్టు ప్రారంభం..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పరిసర ప్రజలకు ఆగస్టు 22 న పట్టణంలో నూతన కోర్టు ప్రారంభం కానుందని జూనియర్ సివిల్,జడ్జి--కమ్--జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైందని ఉదయం 9:30 గంటలకు మందమర్రి లో హైకోర్టు రిజిస్ట్రార్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) జి. రాజగోపాల్ అధికారికంగా ఉత్తర్వులు జారీ జారీ చేశారని మందమర్రిలో కోర్టు ఏర్పాటు కావడంతో స్థానిక ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కానున్నాయని కోర్టు ప్రారంభోత్సవానికి న్యాయశాఖ అధికారులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com